18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 6 జనవరి 2025 | పేజీలు 9

## తిరుమలలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆకస్మిక పరిశీలనలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రోటోకాల్ పక్కనపెట్టి సామాన్యభక్తుడిలా శ్రీవారి ఆలయం వద్దకు వెళ్లిన చైర్మన్ బీఆర్ నాయుడు నాదనీరాజనం వద్ద కూర్చోని అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. చైర్మన్ వద్దకు వెళ్లి టీటీడీ



అందిస్తున్న సౌకర్యాలు పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకలడ్డూ, అన్నప్రాదాలు నాణ్యంగా రుచికరంగా ఉన్నాయని పరిశుభ్రత పెరిగిందని చెప్పిన భక్తులు. భక్తుల నుండి చైర్మన్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అనంతరం బంగారు తిరుచ్చి వాహనసేవలో చైర్మన్ బీఆర్ నాయుడు పాల్గొన్నారు.

## సందర్శనలతోనే సరి...

### ఆర్టీసీ బస్టాండు అభివృద్ధి పట్టదా

# సౌకర్యాలెక్కడ ?




**వి.కోట, మేజర్‌న్యూస్:** వస్తారు... చూస్తారు... పోతున్నారు.. అదిగో సిసి రోడ్డు.. ఇదిగో మరుగుదొడ్డి.. తాగునీటి సౌకర్యం... మౌలిక వసతులంటూ... మాటలు చెబుతూ మాయచేస్తున్నారు. అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. వి.కోట పట్టణం అనతి కాలంలోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఏళ్ల క్రితం పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించారు. మౌలిక వసతులనుమరిచారు. సరైన మరుగుదొడ్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షంకురిస్తే బస్టాండ్ ఆవరణ రొచ్చు రొచ్చుగా మారుతోంది. బస్టాండులో ప్రయాణికుల ప్రవేశించేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంటుంది. అడుగుతీసి అడుగు పెట్టేందుకు అష్ట కష్టాలు పాలవల్సిన పరిస్థితి దాపురించింది. వర్షపు నీరు బస్టాండ్ ఆవరణను ముంచెత్తుతోంది. ప్రయాణికులు నిలబడడానికి అసౌకర్యంగా ఉంటుంది. ఆర్టీసీ అధికారుల ధనాశకు ఆర్టీసీ బస్టాండ్ రోజు రోజుకు కుచించుకుపోతోంది. ఆదాయమే లక్ష్యంగా పలు వ్యాపారులకు ఆర్టీసీ బస్టాండ్‌లోని అధికారులు స్థలాలను కేటాయించింది. బస్టాండ్లోకి ప్రవేశించి మార్గాన్ని మూసివేసేలా దుకాణాలు నిర్మించుకున్నారు. ఇరుకు సందుల్లో ప్రయాణికులు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి దాపరించింది. ప్రతినెల లక్షల రూపాయల ఆదాయం ఆర్టీసీ బస్టాండ్ నుంచి వస్తోంది. పైసా కూడా బస్టాండ్ అభివృద్ధికి ఖర్చుపెట్టిన పాపాన పోలేదు. దీంతో ఆర్టీసీబస్టాండ్ నరక కూపంలా మారింది. పత్రికల్లో వార్తలు

మిగతా 2లో

## పెనం మీద ఉంచి పొయ్యిలో పడ్డ

# సిలికా వ్యాపారులు..!

### అదే విధానం?.. మా గనులు మాకివ్వాలి
### వ్యాపారుల్లో ఆందోళన



**గూడూరు, మేజర్‌న్యూస్:** తానొకటి తలస్తే విధి మరొకటి తలసిందన్నట్లుగా మారింది సిలికా వ్యాపారుల పరిస్థితి. గూడూరు డివిజన్ పరిధిలోని కోట, చిల్లకూరు మండలాల పరిధిలో విస్తారంగా ఉన్న సిలికా ఖనిజం అధికార పార్టీలకు కల్ప తరువుగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు వ్యాపారులు, సిలికాగనుల యజమానులకే పరిమితం అయిన వ్యాపారం ఇపుడు పెద్దతలలు ముందుకు వస్తున్నాయి. సిలికా వ్యాపారంలో 2014-19లో ప్రారంభమైన రాజకీయ నాయకుల ప్రస్తానం 2019-24 మధ్య తీవ్ర పరాకాష్టకు చేరిందని చెప్పవచ్చు. గత ప్రభుత్వ పోకడలకు విసుగెత్తిన సిలికావ్యాపారులు అప్పట్లో ఆందోళన చెందారు. ప్రభుత్వం మారిన తర్వాత తమ పరిస్థితి మారుతుఏందని భావించిన వ్యాపారులకు ఆ పరిస్థితి కనిపించక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మారిఆరు నెలలు పైనే అవుతున్నా ఇప్పటికీ దీనిపై ఒక నిర్ణయం తీసుకోక పోవడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు గత ప్రభుత్వ విధానాన్నే తీసుకు వస్తుందన్న సమాచారం మరింత ఆందోళనకు గురిచేస్తున్నట్లు

మిగతా 8లో

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనవరి 6,7 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 6,7వ తేదీలలో కుప్పం,గుడిపల్లి మండలాలలో పలు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలిసి ఆదివారం పరిశీలించారు కుప్పం మండలం శీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రము, నడుమూరులో సౌరవిద్యుత్ పథకం ప్రారంభోత్సవం, ఎన్టీఆర్ స్టేడియం, గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ ఆడిటోరియంలలో జరుగుతున్న పనులు పూర్తి కావాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. ప్రతి కార్యక్రమం వద్ద కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి ఇన్చార్జి అధికారులను నియమించడం జరిగిందని, ఇన్చార్జి అధికారులు వారికి కేటాయించిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా మరింత బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం, పలమనేరు, చిత్తూరు ఆర్డీఓలు శ్రీనివాస రాజు, భవాని, శ్రీనివాసులు అధికారులు పాల్గొన్నారు.



## రెండు రోజులు కుప్పంలో చంద్రబాబు పర్యటన.. స్వర్ణ కుప్పం విజన్‌కు శ్రీకారం

### స్వర్ణకుప్పం విజన్ -2029
### 7న శ్యామన్న విగ్రహం ఆవిష్కరించునున్న చంద్రబాబు నాయుడు
### ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇంటింటికి సౌర విద్యుత్ వెలుగులు, ప్రకృతి వ్యవసాయంపై పైలెట్ ప్రాజెక్టులతో కుప్పం కొత్త కళను సంతరించుకోనుంది. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తం సొంత నియోజకవర్గంకి వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన ను విజయవంతం చేయాలనీ రాష్ట్ర ఏపిఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ పీఎస్ మునిరత్నం తెలిపారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పర్యటనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. మారుమూల గ్రామాల్లో వెలుగులు నింపేలా సౌరవిద్యుత్ ఏర్పాటుకు కుప్పంనుంచే బీజం వేయనున్నారన్నారు. చంద్రబాబు మానసపుత్రికగా స్వర్ణ కుప్పం కార్యక్రమం చేపట్టనున్నారు. ముఖ్యంగా ఈ పర్యటనలో కంగుందిలో ఒక విగ్రహం ఆవిష్కరించునున్న చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. స్వతహాగా ఒక వ్యక్తికి విగ్రహం ఏర్పాటు చేస్తున్నారంటే అది పెద్ద నాయకుడో, లేక మహనీయుడుకి పెడతారు కానీ కంగుందిలో ఏర్పాటు చేస్తున్న సామాన్య రైతు శ్యామన్నకి ఎంతో చరిత్ర ఉందని మునిరత్నం అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్యామన్న గతంలో ఎన్ని మంచి కార్యక్రమాలు చేసి మంచి పేరు గడించారన్నారు. ఎన్నో గ్రామాల్లో ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసారని, దాంతో పాటు కళలపై మక్కువతో ఎంతో మందిని కళలపై మళ్లించారన్నారు. ముప్పై సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేసి పేదలకు అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో ఉన్న అంటరాని

మిగతా 2లో



## సందర్శనలతోనే సరి.. సౌకర్యాలేక్కడ ?

(మొదటిపేజీ తరువాయి)



వచ్చిన ప్రతిసారి ఆర్టీసీ అధికారులు సందర్శించడం.. ఇదిగో అభివృద్ధి అంటూ మాటలు చెబుతూ కాలం వెళ్ల దీస్తున్నారు. అధికారుల తీరుపై ప్రయాణికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. మాటలు కాదు. చేతల్లో చూపండంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు వి.కోట ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రయాణికులకు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్వీ ఎస్ బాబు చిరస్మరణీయుడు

**- దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కడప జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్గీయ ఎన్వీఎస్ బాబు రెండవ వర్ధంతిని ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి. ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్వీఎస్బాబు చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘననివాళులర్పించారు. ఎన్వీఎస్ బాబు అమర్ రహే అంటూ నినాదాలు



చేశారు. అనంతరం శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు అల్పాహార విందు కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు మాట్లాడుతూ యూనియన్ నాయకుడిగా ఎన్వీఎస్ బాబు కార్మికులు కోసం పని చేశారని ఆయన మరణం అందర్నీ తీవ్రంగా బాధకు గురిచేసిందని అన్నారు. నిరంతర కార్మికులకి సేవలు అందించే వారికి మరణం లేదని ఎల్లప్పుడూ మనతో ఉంటారని అలాంటి కోవకి చెందిన ఎన్వీఎస్ బాబు చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,పసుపులేటి శ్రీనివాసకుమార్, ఆచారి, ఆచారి, సి రెడ్డి, బీఎస్ఆర్ కుమార్,పి ఎస్ ప్రసాద్, టీఎల్ మూర్తి, కుప్పయ్య, సూరిబాబు, కుమార్, కుమార్, రామకృష్ణప్రసాద్, శరవణ, కృష్ణ, మన్యం, ఏసీ రాయలు, జి ఆర్ రెడ్డి, గంగాధరం, సునీల్, రోశయ్య, ప్రకాష్, రమేష్ డిపో ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో ఉన్న గాండ్ల సంఘం నాయకులు నూతన సంవత్సర సందర్భంగా తయారుచేసిన క్యాలెండర్ను మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మొదట ఆయన వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు, స్వామి వారి పుష్కరిణి పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో గాండ్ల సంఘం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాండ్ల సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి రుణాలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గాండ్ల సంఘం సభ్యులకు త్వరలో పరికరాలు ఇచ్చేందుకు సహకరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి బాలాజీ, గురునాథ్ సుధామధు మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, మాజీ డిఎల్‌డిహెచ్ చైర్మన్ తిరుమల నాథ్, బీసీ నాయకుడు రవి యాదవ్, బిజెపి నాయకులు యువరాజు, వెంకట్ కృష్ణ యాదవ్, దామోదరంలు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ పథకం ప్రారంభోత్సవం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనున్న కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం లో మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం కుప్పం మండలం,నడిమూరు గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేసి అనంతరం గ్రామంలో ముఖ్యమంత్రి పాల్గొనే సభ ఏర్పాట్లు ను ఆదివారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లును పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## రెండు రోజులు కుప్పంలో చంద్రబాబు పర్యటన.. స్వర్ణ కుప్పం విజన్‌కు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

తనాన్ని పోగొట్టి అందరూ ఒక్కటే అనే విధంగా ఈ చుట్టుపక్కల గ్రామాలను ఏకం చేసారని అన్నారు. పేదల పక్షాన నిలబడిన వ్యక్తి శ్యామన్న అని అన్నారు. శ్యామన్న చేసిన మంచి పనులను గుర్తించిన సీఎం చంద్రబాబు శ్యామన్న విగ్రహం తన చేతులమీదుగా ఆవిష్కరిస్తామని చెప్పి మా గ్రామానికి రానుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో దూర దృష్టితో ఆలోచించే చంద్రబాబు తమ గ్రామాన్ని రూపురేఖలే మారిపోయిందని అన్నారు. తమ గ్రామం వద్ద ఉన్న పాలారుపై చెక్ డ్యాంని గతంలోనే నిర్మించారాని ఇప్పుడు ఎక్కడో ఉన్న కృష్ణ నది నుండి పారె నీరు తొందరలోనే పాలారుకి మళ్లిస్తున్నారు అని అన్నారు. ఈ సమావేశం లో సర్పంచ్ ధన శేకర్, మండల పార్టీ అధ్యక్షులు, ప్రేమ్ కుమార్, గోపినాథ్, కౌన్సిలర్ సోమశేఖర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణకుప్పం విజన్ –2029:** కుప్పంలో మూడు రోజుల పర్యటన సందర్భంగా డ్వాక్రా సంఘాలతో సమావేశం కానున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలతో పాటు యువతతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్–2029 కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. కుప్పంను 100 శాతం సోలార్ పవర్‌గా మార్చే ప్రణాళికపై ఆ సభలో మాట్లాడనున్నారు. ఈ నెల 7వతేదీన కుప్పం పర్యటన ముగించుకుని 8న విశాఖలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో సీఎం పాల్గొంటారన్నారు.

## నేదురుమల్లికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు నూతన శుభాకాంక్షలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి నివాసంలో ఆదివారం ఉదయం ఆ పార్టీకి చెందిన పలు నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిట కిటలాడింది. రామ కుమార్ రెడ్డిని కలిసి సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాకాడుకు భారీగా తరలి వచ్చి అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే పలు శాఖలకు చెందిన అధికారులు, వివిధ మతాలకు చెందిన పెద్దలు, మహిళలు ఎప్పుడు. లేని ఉత్సాహంతో రామకుమార్‌రెడ్డితో కలిసి కేకులు కోసి రాబోవు ఎన్నికల్లో తామంతా పార్టీకి అండగా ఉంటామని రామ్ కుమార్‌రెడ్డికి భరోసా ఇచ్చారు. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడ తూ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి కష్టమొచ్చిన తాను తక్షణమే స్పందించి అండగా ఉంటానన్నారు. ఎవ్వరెన్ని కుట్రలు చేసినా, దొంగ కేసులు పెట్టినా ఎవ్వరు అధైర్య పడదొన న్నారు. అనంతరం రాముమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



**రామ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**

మునుపెన్నడూ లేని వైసీపీ నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహంలో పాటు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వాకాడుకు చేరుకుని రామ్ కుమార్ రెడ్డి తో కలసి తన సంతోషాన్ని పంచుకున్నారు. మురళీధర్ రామ్ కుమార్ రెడ్డిని శాలువతో సత్కరించారు. త్వరలోనే మంచి రోజులు రాబోతున్నాయని వ ్రళీధర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డాంగే పద్మావతి కర్మక్రియలలో బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మాజీ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు అద్దంకి డాంగే సతీమణి, కిట్టు మాతృమూర్తి పద్మావతి కర్మక్రియలకు మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీకాళహస్తి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అద్దంకి కిట్టు తల్లి కర్మ క్రియలకు హాజరై ఆ కుటుంబాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి. రాష్ట్ర పార్టీ కార్యదర్శి దశరదాచారి. పార్టీ సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజిరెడ్డి. పార్టీ నాయకులు వజ్రం కిషోర్ హరి సిద్దులయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కంచే చేను మేస్తే అన్న చందంగా అధికారుల తీరు

**సబ్ స్టేషన్లలో వెట్టి చాకిరీ చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు**
**పీఈసిఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** "కంచే చేను మేస్తే" అన్న చందంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో అధికారుల తీరు ఉందని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిఇసిఇఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో అభిప్రాయపడ్డారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి డివిజన్, రామసముద్రం సెక్షన్‌లో ఉన్నటువంటి 5 సబ్ స్టేషన్లలో ముగ్గురు షిఫ్ట్ ఆపరేటర్లతో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని వాపోయారు. ఐదు సబ్ స్టేషన్‌లలో ఒక షిఫ్ట్ ఆపరేటర్ నెలసరి వేతనం 26 వేలు. మొత్తంగా ఐదు మంది కార్మికుల వేతనం దాదాపు లక్ష 30 వేల రూపాయలు అన్నారు. అయితే గత మూడేళ్లుగా విధులకు హాజరు కాకుండా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనం సైతం చెల్లించినట్లు రికార్డుల్లో చూపించడం ఏ మేరకు సమర్థనీయమో అధికారులు చెప్పాలన్నారు.ఇదే రీతిన విద్యుత్ సంస్థలో విధులకు హాజరుకాని కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించడం ద్వారా లక్షల రూపాయల చేతులు మారాయని, ఈ విషయంపై ఎస్ఈ, డీఈలు స్పందించాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా రూ.35లక్షలు దోపిడీ జరిగిందని,ఇకనైనా దానిని నివారించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఈ విషయంపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి



తీసుకెళ్లి గత మూడేళ్లుగా నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లు చేయవలసిన పనిని ముగ్గురితో చేయిస్తూ..వెట్టి చాకిరీకి గురి చేసినటువంటి కార్మికులకు తక్షణం రావాల్సిన అదనపు వేతనాన్ని చెల్లించాలని జి-3045 యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నానన్నారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ రామసముద్రం సెక్షన్‌లో జరుగుతున్నటువంటి షిఫ్ట్ ఆపరేటర్ల జీతాల మళ్లింపును అరికట్టేందుకు సంస్థ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

## నేడు పిజీఆర్ఎస్ రద్దు : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో 7వ తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున జిల్లా కేంద్రంలో 6న సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగలు సందర్భంగా గూడూరు 2వ పట్టణం సిరామిక కాలేజ్‌లో సిరామిక్ యువత ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఆదివారం ఉదయం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనమన్నారు. అక్కడ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్యాంప్ ఫైర్ (బోగి)ను వెలిగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోడూరు మీరారెడ్డి, రామ్మోహన్‌రావు, చంద్ర, శీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కీచక ఉపాధ్యాయుడు సస్పెండ్

### ఫోక్సో కేసు నమోదు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలం ఉడతావారిపాళెం ప్రాధమికోన్నత పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు జాన్‌వెస్లీని సస్పెండ్ చేసినట్లు డిఇఓ కెవిఎన్ కుమార్ తెలిపారు. గత నెల 26 పాఠశాలలో చిన్నారుల పట్ల ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించడం తెల్సిందే. దీనిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే దీనిపై ఎంఎఇఓ మీనమేషాలు లెక్కిస్తూ ఉపాధ్యాయుడితో చక్క బెట్టుకునే పయత్నం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆందోళన చెందిన గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంపై సూర్య కీచక ఉపాధ్యాయుడి ప్రవర్తను వెలుగులోకి తీసుకు రావడం జరిగింది. దీనిపై స్పందించిన డిఇఓ మండల అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని ఆ ఉపాధ్యాయుడని సస్పండ్ చేశారు. అయితే కీచక ఉపాధ్యాయుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాల్సి గ్రామస్తులు వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## టిడ్కో గృహ సముదాయంలో కార్డెన్ సెర్చ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు గాంధీనగర్‌లోని టిడ్కో గృహ సముదాయంలో పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం రూరల్ సీఐ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో గూడూరు పట్టణం గాంధీనగర్ టిడ్కో గృహ సముదాయంలో కార్డన్‌సెర్చ్ చేపట్టారు. నేరాలను నియంత్రించేందుకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ కిషోర్‌బాబు అన్నారు. గూడూరు పట్టణం గాంధీనగర్ టిడ్కో గృహ సముదాయంలో పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. సరైన దృవీకరణ పత్రాలు లేని ఒక కారు, తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు మనోజ్‌కుమార్, గోపాల్, తిరుపతయ్య, సురేష్‌బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాణిపాకం ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత వైద్య శిభిరం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకందేవస్థానం ఆవరణలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం చిత్తూరు వాణీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపులుచే నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో భారీ సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని వైద్యసేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఎఈఓ రవీంద్రబాబు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైసీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదివారం నెల్లూరు నగరంలోని కాకాణి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒట్టూరు కిషోర్ యాదవ్ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. అనంతరం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసిపి నాయకులు పాలూరు దశరధరామిరెడ్డి, గంధవల్లి సిద్దయ్య, సుబ్బారెడ్డిలు మాజీ మంత్రి కాకాణికి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపాలి : జెఏసి డిమాండ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి జెఏసి నాయకులు బిల్లు చెంచురామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం షాదీమంజిల్ నిర్వహించిన జెఏసి సమావేశంలో బిల్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎటువంటి శాస్త్రీయత లేకుండా జిల్లాను విభజించిందని ఆరోపించారు. ప్రజలు ఆంళనలు, పోరాటాలు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులోనే ఉంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ కాలేషా, అబ్దుల్ రహీం, ఇశ్రాయేల్‌కుమార్, భాస్కర్‌గౌడ్, ప్రణీత్‌యాదవ్, పరిమళ వెంకటేవ్వర్లు, సిపిఐ ప్రభాకర్, చంద్రనీల్ జనసేన, ఎన్‌జిఓ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, ఎల్‌వి సుబ్బయ్య, మస్తాన్‌బాష పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారని అనంతపురంజిల్లా మడకశిర ఎమ్మెల్యే, టిటిడి ట్రస్టు బోర్డు సభ్యులు ఎం.ఎస్ రాజు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలంగాణా రాష్ట్ర ఆడిషినల్ డిజిపిటెక్నీకల్ సర్వీసెస్ వి.వి.శ్రీనివాసరావులు కుటుంబ సమేతంగా వేరువేరుగా ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ ఆశ్వీరచన మండపంలో వేదపండితులచే ఆశ్వీరచనం చేసిన తరువాత ఆలయ ఈఓ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు కాణిపాకం ఆలయ మాజీ ఆలయ ట్రస్టు బోర్డుచైర్మెన్ మణినాయుడు, కాణిపాకం ఎస్ఐ దరిణిధర పాల్గొన్నారు.



## నెల్లూరు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకట సుబ్బరాజు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదే శాల మేరకు ఉమ్మడి నెల్లూరుజిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండూరు వెంకట సుబ్బరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట సుబ్బరాజు మాట్లాడుతూ సూళ్ళూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సహకారంతో తనకు ఉమ్మడినెల్లూరు జిల్లా వైసీపీ నెల్లూరు జిల్లా ఆర్గ నైజింగ్ సెక్రటరీగా పదవి లభించిందని తెలిపారు ఆయన సహాయసహకారాలు మరువ లేనివని తెలిపారు. తన మీద ఎంతో నమ్మకంతో నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవి ఇచ్చినందుకు సంజీవన్నకు కృత జ్ఞతలు తెలియజేశారు. సంజీవ య్య నమ్మకాన్ని వమ్ముచేయ కుండా పార్టీ బలోపేతానికి తనవంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. వెంకట సుబ్బరాజుకు ఓజిలిమండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి అభినందనలు తెలిపారు. వైసీపీ అభివృద్ధికి కొండూరు వెంకటసుబ్బరాజు ఎంతో కృషి చేసి చేశారని, గ్రామంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓజిలి మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్‌రెడ్డి తెలిపారు. దీంతో అధిష్ఠానం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి పదవిని చ్చినట్లుగా తెలిపారు. కొండూరు వెంకటసుబ్బ రాజుకు పాదర్తి హరినాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిం చాలని ఆకాంక్షించారు.



## జనారణ్యంలోకి వచ్చిన కొండచిలువ హతం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

జనారణ్యంలోకి వచ్చిన కొండచిలువ పామును చూసి భయ భ్రాంతులై హతం చేసిన సంఘటన వెదురుకుప్పం మండలం ఆళ్లమడుగులో జరిగింది. కొండచిలువ గ్రామంలోకి రావడంతో బీతిల్లిన స్థానికులు చేయునది లేక దానిని హత మార్చారు. కొండ చిలువ పాము ఇళ్లల్లోకి ప్రవేశించి ఉంటే పెద్ద నష్టం జరిగి ఉండేదని స్థానికులు చెప్పారు.



## కబ్జా కోరల్లో ఏనుగువాడ చెరువు

### చోద్యం చూస్తున్న అధికారులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సాగునీటి వనరుల్లో ప్రధానమైన చెరువుల భూములు కబ్జాకోరల్లో చిక్కుకుంటున్నాయి. వందల ఏళ్లుగా సాగుకు ఆధారంగా ఉన్న చెరువులు, ఆక్రమణకు గురై పూర్వ రూపురేఖలను కోల్పోతున్నాయి. ఓజిలి మండలంలోని కుందాం పంచాయతీ పరిధిలోని ఏనుగువాడ చెరువు సర్వే సర్వే నంబర్ (4)లో దాదాపు 143 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇందులో చెరువు భూములు కబ్జాకు గురవుతున్నాయి. కొంతమంది ఆక్రమణదారులు ఇష్టానుసారంగా చెరువు భూములను కబ్జాచేసి భూముల్లో వ్యవ సాయం సాగు చేస్తూ చెరువులో చుట్టూ ఫెన్సింగ్లు ఏర్పాటు చేసుకుని ఇటు రైతులకు నీరు లేకుండా, అటు పశువులకు మేత మేదానికి ఇవ్వకుండా నాన్న ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి దశల వారీగా సాగుతున్న ఈ తతంగంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువుకేవలం వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగుచేస్తుంటారు. ఇప్పుడు భూములు ఆక్రమణలకు గురైతే నీటినిల్వ సామర్థ్యం తగ్గి, భూగర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులకు చెబితే క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖ నుంచి ఫిర్యాదు వస్తే సర్వేలు చేస్తామని చెప్పి చేతులు దులుపు కుంటున్నారని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.



**అధికారుల మధ్య సమన్వయ లోపం...** ఏనుగు వాడ చెరువు మీదే ఆధారపడి కొందరు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కబ్జాదారుల ఇప్పుడు వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన ఆక్రమణదారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి లక్షల రూపాయలు కంపుకుంటున్నారని తిరిగి మళ్లీ కబ్జా చేస్తున్నారని బహటంగా విమర్శలు వినిపిస్తున్నాయి.కబ్జాకు పాల్పడుతున్న అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. చెరువుల రక్షణ, బాధ్యత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలదే అయినప్పటికీ చర్యలు శూన్యంగా మారాయి. ఏనుగు వాడ చెరువు,కబ్జాకు గురవుతున్న విషయమై రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమం దారం నుంచి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని వాపోతున్నారు. ఇప్పటికైనా కబ్జాకు గురవుతున్న ఏనుగు వాడ చెరువు భూములు వాస్తవంగా ఎంత ఉన్నాయో గుర్తించి సర్వే చేసి హద్దులను నిర్ణయించి రికార్డుల పరంగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూములను కాపాడండి: రైతు మల్లికార్జున రాజు**

ఓజిలి మండలంలోని ఏనుగువాడ చెరువును కొంతమంది ఆక్రమణదారులు ఇష్టానుసారంగా లక్షల రూపాయలు విలువ చేసే చెరువు భూములను కబ్జా చేస్తున్నారని వీటిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని చెరువులను కాపాడాలని తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులకు అర్జీలు అందజేశామని వాటిపై చర్యలు తీసుకొని ఆక్రమణదారుల నుంచి ఏనుగువాడ చెరువును కాపాడాలని ఆయన కోరారు. ఏనుగు వాడ చెరువు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులకు, ఎంతైనా ఉందని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతున్నాయని, భూకబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు: 3 దుంగలు స్వాధీనం

**తిరుపతిప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా,రేణిగుంట మండలం,మామండూరు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరికి,వాటిని దుంగలుగా మారుస్తున్న ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు.వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీలు జీ.బాలిరెడ్డి,వి. శ్రీనివాసరెడ్డి,ఎండీ ఫరూఖ్ ల మార్గనిర్దేశంలో ఆర్ఎస్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై. విశ్వనాథ్ టీమ్ శనివారం సాయంత్రం నుంచి రేణిగుంట సమీపంలోని మామండూరు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ సిబ్బందితో కలసి కూంబింగ్ చేపట్టారు.వీరు తిరుపతి ఫారెస్టు డివిజన్ లోని మామండూరు నార్త్ ఫారెస్టు బీటులోని గోకుడు బండలు సమీపంలో వెళుతుండగా, వీరికి చెట్లను నరుకుతున్న శబ్దాలు వినిపించాయి.దీంతో అటువైపు వెళ్లగా కొందరు వ్యక్తులు ఎర్రచందనం చెట్లను నరికి వాటిని దుంగలుగా మలుస్తున్నారు.పోలీసులు వారిని హెచ్చరించి చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా,వారు అక్కడ నుంచి పారిపోసాగారు.అయితే టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని వెంబండించి ఇద్దరిని పట్టుకోగలిగారు.వారిని తమిళనాడు వాసులుగా



గుర్తించారు.వారితో పటు అక్కడ లభించిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు.టాస్క్ ఫోర్సు ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపులు కొనసాగుతున్నాయి.

## వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో
# నిర్దేశిత సమయంలోనే దర్శనాలకు అనుమతి : టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్న్యూస్:** పది రోజుల వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన సమయం ప్రకారం మాత్రమే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం ఆయన తిరుమలలోని శ్రీవారి ఆలయ మాడ వీధుల్లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భక్తులు సంయమనం పాటించి తిరుపతిలో జారీ చేయనున్న ఎస్ఎస్ డీ టోకెన్లు పొందాలని కోరారు.గత అనుభవాలను దృష్టి లో ఉంచుకొని ఈసారి వైకుంఠ ఏకాదశికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు టీటీడీ యంత్రాంగం విశేష కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీటీడీ వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

**కార్వేటినగరం మేజర్న్యూస్:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అలరించిన భరతనాట్యం

**తిరుపతి, మేజర్న్యూస్:** వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ గురు దత్త కళా నిలయ బృందం నెల్లూరు కి చెందిన గురువు కల్పనా వెంకటేష్ వారి చే భరతనాట్యం నృత్యం, జానపద నృత్యాల ప్రదర్శన చేయడం జరిగిందని శిల్పారామం మేనేజర్ ఆదివారం సాయంకాలం ఒక ప్రకటనలో తెలిపారు.








# గుండోడుకణం రోడ్డుకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**- కొత్త కండ్రిగ పంచాయితీ విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు**
**- ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అర్చకులు**
**- గుండోడుకణం రోడ్డు అభివృద్ధికి 22 అడుగుల వెడల్పు సుమారు రూ.3 కోట్ల 15 లక్షలు ఎన్.ఆర్.జి.ఎస్ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**- అనంతరం హిటాచి వాహనాన్ని ఎక్కి పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**రామచంద్రాపురం, మేజర్న్యూస్:** మండలం గణేషపురం పంచాయతీ గుండోడుకణం రోడ్డు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి ఘన స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు. అనంతరం గుండోడుకణం రోడ్డుకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. జెసిబి తో పనులు ప్రారంభించారు. గుండోడుకణం రోడ్డు అభివృద్ధికి సుమారు 3కోట్ల 15 లక్షలు రూపాయలు ఎన్.ఆర్.జి.ఎస్ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. గుండోడుకణం రోడ్డు...కొత్త నెన్నూరు నుండి టీ.టీ.కండ్రిక వరకు 22 అడుగుల రోడ్డు అభివృద్ధి చెందుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పూర్వీకులు కర్వేటి నగరం రాజులు గుండోడుకణం రోడ్డు మీదుగా తిరుమలకు వెళ్లే వారు అని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. గుండోడుకణం రోడ్డు వేస్తే సుమారు 30 గ్రామాల ప్రజలు తిరుపతికి వెళ్లడానికి సుమారు 7 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.గత ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్దికి నోచుకోని గుండోడుకణం రోడ్డు.ఎన్నికల సమయంలో గుండోడుకణం రోడ్డు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు.ఎన్నికల సమయంలో రామచంద్రాపురం మండలం ప్రజలకు గుండోడుకణం రోడ్డు అభివృద్ధి చేస్తానని తెలిపారు......ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని.ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రజలు. ఈ కార్యక్రమంలో మండల రామచంద్రపురం మండల తాసిల్దార్ ,వెంకటరమణ, ఎంపీడీవో, ఇందిరా,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, చిరంజీవి, రవి, హరి, అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుకో పట్టుకో పట్టుకో...

**- పాత వేపకుప్పంలో ఘనంగా పశువుల పండుగ**
**- ఎద్దుల దూకుడుకు బేజారుపడ్డ యువకులు**
**- పశువుల పండుగలో ఎద్దులదే పైచేయ్**

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** మండలంలోని వేపకుప్పం పంచాయతీ పాత వేపకుప్పం గ్రామంలో గ్రామస్తులు ఐక్యమత్యంతో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా ఆదివారం పశువుల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, పెద్దలు సుమారు వారం రోజులపాటు గ్రామంలో పశువులు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు. ఉదయం చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు ఎద్దులను పట్టుకొని పాత వేపకుప్పం గ్రామానికి





చేరారు. అధిక సంఖ్యలో పశువులు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో గ్రామస్తులు గ్రామ నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ పండుగలు ఎద్దులు దుమ్ము రేపుతూ యువకుల మధ్యలో వెళుతుంటే యువకులు కాలు దువ్వి ఎలాగైనా పశువులను పట్టేందుకు ప్రయత్నించిన యువకులు విఫలమైయ్యారు.ఈ పండుగలో యద్దలకు..యువకులకు మధ్య పోటాపోటీగా జరిగింది. మిధుల పైన, చెట్లు పైన, ప్రహరీ గోడల పైన, పొలాల వెంట ఎక్కడ చూసినా ప్రజలతో గ్రామం జనంతో నిండిపోయింది. ఈ పండుగలో ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు, యువకులు గట్టి ఏర్పాట్లు చేశారు. సుధీర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పండుగను విజయవంతం చేశారు. పశువుల పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసిన గ్రామస్తులకు యువకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు.

## నేడు మీకోసం
# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతిబ్యూరో, మేజర్న్యూస్:** నేడు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.



# నేడు సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం : జిల్లా కలెక్టర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనవరి 6,7,8 న కుప్పంకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో భాగంగా ఈ నెల 6, 7 మరియు 8 వ తేదీలలో పర్యటించనున్నారని, ఇందులో భాగంగా మొదటి రోజు 6వ తేది సోమవారం ఉదయం 11.50 గం లకు ద్రావిడ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారుల స్వాగతం అనంతరం మ.12.00 గంటలకు ద్రావిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని స్వర్ణ కుప్పం విజన్ 2029 ను ఆవిష్కరిస్తారని, తదుపరి మ.2.25 గంటలకు నడిమూరు గ్రామం చేరుకుని సోలరైజేషన్‌ను ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారన్నారు. అనంతరం సా.4 గంటలకు సీగలపల్లి గ్రామం చేరుకుని ప్రకృతి వ్యవసాయ రైతులతో సంభాషణ, ప్రకృతి వ్యవసాయం విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ, ఎన్‌ఓసిఎల్‌తో ఎంఓయు కుదుర్చుకుని కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. పర్యటనలో తదుపరి సా.5.55 గంటలకు ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని సమావేశం పాల్గొన్న అనంతరం రా.7.55 గం. లకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకుంటారన్నారు. పర్యటనలో రెండవ రోజైన 7వ తేదీ మంగళవారం ఉదయం 10. గం లకు కుప్పం ఆర్ యాడ్ బి అతిథి గృహం నుండి బయల్దేరి ఉ.10.05 గం. లకు కుప్పం టిడిపి ఆఫీస్ చేరుకుని జననాయకుడు సెంటర్ ప్రారంభించి, ప్రజల నుండి వినతులు స్వీకరణ కార్యక్రమం లో పాల్గొని మ.12.20 గం.లకు కంగుంది గ్రామం చేరుకుని కీ.శే శ్యామన్న విగ్రహ ఆవిష్కరణ గావించి అనంతరం మ.1.20 గం. లకు కుప్పం లోని ఎన్ టి ఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చేరుకుంటారని, తదుపరి మ.2.00 నుండి సా.4.30 గం ల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సా.5.05 గం. లకు శాంతిపురం మండలం కడపల్లి లోని నివాసం చేరుకుంటారని, తదుపరి సా.6.10 గం. లకు ద్రవిడ యూనివర్సిటీ చేరుకుని అకాడమిక్ బిల్డింగ్ లోని 1ఎం 1బి (కెరీర్ రెడీనెస్ సెంటర్) ను ప్రారంభిస్తారన్నారు. అనంతరం ద్రవిడ యూనివర్సిటీ లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రా.7.45 గం. లకు ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకొని రాత్రికి బస చేస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## రేపు శ్రీవారి ఆలయంలో
# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు పది రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాలను పురస్కరించుకుని జనవరి 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జనవరి 7వ ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూల విరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజలు, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. జనవరి 7వ తేది కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో 6వ తేది సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# శ్రీ కాళహస్తీశ్వర స్వామి సేవలో పలువురు ప్రముఖులు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆదివారం పలువురు ప్రముఖులు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యే ధర్మరాజు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైన్స్ అండ్ జువాలజీ కమిషనర్ అండ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐడి ఎస్పీ సరిత ఐపీఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.





# బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

- భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈఓ



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు, భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధంగా సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను, అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ, ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు. కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్మాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణంలో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం, సుధాకర్ రెడ్డి, మణి తదితరులు ఉన్నారు.

# వైకుంఠ ఏకాదశికి టిటిడి స్థానిక ఆలయాలలో విస్తృత ఏర్పాట్లు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి స్థానిక ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు.

**నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో :** అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలోని శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం, ఉదయం 8.30 గంటలకు లక్ష తులసీ అర్చన నిర్వహిస్తారు. 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.45 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 13న గోదా కల్యాణం, 15న పార్వేట ఉత్సవం జరుగనుంది.

**ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో:** చిత్తూరు జిల్లా సోమల (మం)లోని ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావై , ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శ నానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. బొంగ్రగమంద చిత్తూరు జిల్లా సదుం ( మం)బొంగ్రగమంద శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 10వ తేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్ర˘మాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధను ర్మాస కైంకర్యాలు, అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహిస్తారు.

**పుంగనూరులో:** పుంగనూరులోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 12.05 నుండి 12.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామి వారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. తెల్లవారు జామున 2 నుండి రాత్రి 10.30 గంటల వరకు భక్తులను వైకుంఠ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు.

**రాజనాల బండలో:** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం వెంగలపల్లి గ్రామంలోని రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

**మంగళంపేటలో:** చిత్తూరు జిల్లా పులిచెర్ల (మం) మంగళం పేటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 10వ తేదీ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. అదేవిధంగా తిరుచానూరులోని శ్రీనివాస ఆలయం, అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం, కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, చిత్తూరు జిల్లా గంగవరం (మం) కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం ఏర్పాట్లు చేశారు.

# కైగల్ జలపాతంలో పర్యాటకుల నుంచి భారీగా వసూళ్లు!

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ జలపాతం వద్ద ద్విచక్ర వాహనాలకు మరియు ఫోర్ వీలర్ వాహనాలలో వచ్చే పర్యాటకుల నుంచి భారీగా రుసుం వసూలు చేస్తున్నారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నించి నిలదీసి అడిగితే వసూలు సిబ్బంది దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా సిబ్బంది దాటవేస్తున్నారు. ద్విచక్ర వాహనాలకు ఫోర్ వీలర్స్‌కు ఎక్కువ రుసుం ఎందుకు వసూలు చేస్తున్నారని అడిగితే పంచాయితీలో పన్ను కట్టాలని సిబ్బంది చెబుతున్నా వారి దగ్గర ఎలాంటి ఐడి కార్డులు లేకపోవడంతో పర్యాటకులు వసూలు దారులను నిలదీస్తున్నారు. ఇంతకూ కైగల్ దుముకురాళ్ల జలపాతానికి వచ్చే పర్యాటకుల నుంచి పంచాయతీ వారు టూ వీలర్స్, ఫోర్ వీలర్స్‌కు ఎంత వసూలు చేయాలని నిబంధన విధించారననే విషయం కూడా పర్యాటకులకు చెప్పకుండా వసూలు సిబ్బంది పర్యాటకులపై దౌర్జన్యం చేస్తున్నారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఏ పంచాయతీ వారు పర్మిషన్ ఇచ్చారో బోర్డుల ద్వారా తెలిపితే బాగుంటుందని, ప్రస్తుతం ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాల పర్యాటకుల నుంచి వసూళ్లపై ఆరా తీసి పర్యాటకులపై దౌర్జన్యానికి పాల్పడుతూ, కొట్టడానికి సైతం వెనుకాడని వారిపై సంబంధిత అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కైగల్ జలపాతానికి వచ్చే పర్యటకులు కోరుకుంటున్నారు.



# పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ సిలికా వ్యాపారులు!



(మొదటిపేజీ తరువాయి)

ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆరు నెలలుగా వ్యాపారం లేక తీవ్ర అప్పుల పాలైనట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఉన్న విధానం లోప భూయిష్టంగా ఉందని మార్పు చేసి కొత్త విధానం తీసుకు వస్తామని చెప్పిన పాలకులు ఇప్పటికీ ఒక నిర్ణయం తీసుకోక పోగ పాత విధానమే వస్తుందని పేర్కొంటున్నారు. అప్పట్లో పాలకులు ప్రకృతి వనరులను దోచుకున్నారని తీవ్రమైన ఆరోపణలు చేసిన ప్రస్తుత అధికార పార్టీ నాయకులు ఇపుడు సిలికా ఖనిజంపై పెత్తనం కోసం అర్రులు చాస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సిలికా వ్యాపరం చేస్తున్న వ్యాపారులు(డీలర్లు) ఆరు నెలలుగా వ్యాపరం లేక పరిశ్రమలకు సిలకిఆ సరఫరా చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికతోడు పరిశ్రమల నుంచి రావాల్సిన బకాయిలు రాక వ్యాపారులు అగచాట్లు పడుతున్నారు. గత పాలకులు ప్రభుత్వానికి కొంత తమకు కొంత రీతిన వ్యాపారం సాగించారు. ప్రస్తతం కూడ అదే విధానం తీసుకు వస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అప్పట్లో ముగ్గురు పుష్పాలు సిలికా వ్యాపారాన్ని తమ గుప్పెట్లో ఉంచుకుని ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములను సైతం కొల్ల గొట్టారు. చిల్కలూరు, కోట మండలాల్లోని దాదాపు 78 లీజుదారుల్లో దాదాపుగా అందరినీ ఒకే గొడుగు కిందకు తోసి వామన ఎంటర్‌ప్రైజెస్ (చెన్నై) శేఖర్‌రెడ్డి, పొణక శికుమార్‌రెడ్డి, పేర్వాటి శ్యామ్‌ప్రాసద్‌రెడ్డిలు సిలికా వ్యాపారాన్ని హస్తగతం చేసుకుని దోచుకున్నారు. ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తిన అధికారులు కళ్లు మూసుకుని వారికి సహకరించడంతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేశారు. ఆ సమయంలో జె(జగన్) ట్యాక్స్ 700 రూపాయలు వసూలు చేస్తే ప్రభుత్వానికి 700 రూపాయలు చెల్లించే వాళ్లు. సిలికా వ్యాపారం సాగిస్తున్న పుష్పాలు మైన్ యజమానులకు 100 నుంచి 150 రూపాయలు చెల్లించే వాళ్లు. ఆ సమయంలో గనుల యజమానులు ఏమి చేయలేక ఇవ్వడమో లేక అపరాద రుసుములు భరించడమో చేయాల్సి వచ్చింది. లేదంటే ఎటువంటి కార్యకలాపాలు లేకనే డెడ్ రెంట్ కట్టుకోవల్సిన వపరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కూడ ఆరు నెలలుగా మైనింగ్ అధికారులచే తనిఖీలు విచారణలు జరిపిన ప్రభుత్వం చివరకు మరో పుష్పకు అప్పగించే పనిలో ఉన్నట్లు తెల్సిందని మైన్ వ్యాపారులు వాపోతున్నారు. అప్పట్లో సిలికా ధర మరీ ఎక్కువగా ఉందని భావించిన వ్యాపారులు తగ్గించే విధంగా చూడాలని ఎన్నికల ప్రాచార సమయంలో కోరారు. డీలర్ల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని తగ్గిస్తామని పేర్కొన్న నేటి పాలకులు మరింత పెంచే యోచన చేస్తున్నట్లు పేర్కొంటున్నారు.

గతంలో మైన్ యజమానులకు 100 నుంచి 150 ఇస్తే ఇకపై 300 రూపాయల వరకు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు పేర్కొంటున్నారు. ఆమేరకు దరను కూడ పెంచే యెచనలో ఉన్నట్లు తెల్సింది. ఇప్పటికే సిలికా ధర 1400 రూపాయలు ఉండగా మరో రెండు మూడు వందల రూపాయలు పెంచితే అది తలకు మించిన భారం అవుతుందని పేర్కొంటున్నారు. సిలికా వ్యాపారులు పరిస్థితి "పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు"గా మారిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆరు నెలల కాల వ్యవధిలో సిలికా వ్యాపారం ఇక్కడ అనుమతులు లేక పోవడంతో చెన్నై, గుజరాత్, రాజస్తాన్ తదితర రాష్ట్రాల్లోని నాసిరకం సిలకిఆ సైతం అందుబాటులోకి రావడమే కాక ఇక్కడ కన్నా తక్కువకు లభిస్తుండడంతో పరిశ్రమలు కూడ అటు నుంచి వచ్చే ఖనిజం వినియోగానికి అలవాటు పడ్డారు ఇలాంటి సమయంలో ఇక్కడ ఖనిజం ధర ఎక్కువగా చేస్తే తిరిగి ఇక్కడ వ్యాపారాన్నిపాత స్థితికి తీసురావడం కష్టం అవుతుందని పేర్కొంటున్నారు. కొన్ని పరిశ్రమలు ఆయా ప్రాంతాల్లో వాషింగ్ ప్లాట్లు ఏర్పాటు చేసుకుని ఆ ఖనిజ వినియోగానికి అలవాటు పడినట్లు పేర్కొంటున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని గనులను గతంలో మాదిరి ఒక్కరికే కట్టబెట్టకుండా ఎవ్వరి గనులు వారికి అప్పగిస్తే పరిశ్రమలకు అనువైన ధరలో సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. గనుల యజమానులతోపాటు ఎండిఎల్ యజమానులు కూడ సిలికా ఖనిజం ధర తగ్గించాల్సిన అసవరం ఎంతైనా ఉందని పేర్కొంటున్నారు. దీనిపై సిలికా గనుల యజమానులు ఒక్కటై ఆందోళన బాట పట్టాలని కూడ తలుస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం సిలికా పరిశ్రమ మనుగడ దష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# మూలస్థాన ఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామదేవత మూలస్థానం ఎల్లమ్మ సంక్రాంతి ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా అపూర్వంగా నిర్వహించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్రాంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే నాని వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, స్థానికుల సమన్వయంతో ఉత్సవాలలో ఎలాంటి లోటు రానివ్వ కూడదని చెప్పారు. ఉత్సవాలను గతంలో ఎన్నడూ నిర్వహించనంత వేడుకగా నిర్వహించాలని సూచించారు. ఆలయమంతానే కాక అన్ని ప్రధాన వీధులలో విద్యుత్ దీపాల అలంకరణ చేయాలన్నారు. చంద్రగిరి గ్రామపంచాయతీ వారు అమ్మవారి ఆలయ పరిసరాలతో పాటు పట్టణమంతా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. వాలంటీర్లను ఏర్పాటు చేసి ఆలయం వద్ద క్యూలైన్లను క్రమబద్ధీకరించాలని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. ఏదైనా తప్పని పరిస్థితులలో విద్యుత్ అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలన్నారు. అమ్మవారి కొండచుట్టూ ఉత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ వారు గట్టిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు ఇంత అద్భుతంగా ఉండాలి అన్నట్టుగా ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించి నిర్వహించాల్సిన అవసరం ఉందని అందరికీ విజ్ఞప్తి చేశారు. అమ్మవారి వాహనాన్ని మోసే వాహన బేరర్లకి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అమ్మవారి ఉత్సవాలలో వాహనాలు మోయటం వారు పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలం అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ ప్రముఖులు కూటమి పార్టీల నాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# రామచంద్రకట్టపైకి వేంచేసిన గోవిందరాజస్వామి

## జనవరి 6 నుండి 12 వరకు ఆండాళ్ నీరాటోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గోవిందరాజ స్వామివారి తిరుపతి ఆలయంలో జనవరి 6 నుండి 12వ తేదీ వరకు జరుగనున్న ఆండాళ్ నీరాటోత్సవాల సందర్భంగా ఆదివారం గోవిందరాజస్వామి వారు రామచంద్రకట్టపైకి వేంచేపు చేశారు. ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వామివారు ముందుగా ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది.



జనవరి 6 నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు ఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయల్దేరి గోవిందరాజ స్వామివారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, శ్రీకోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై గల నీరాడ మండపానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపడతారు. ఆండాళ్ అమ్మవారు స్వామివారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం ఆండాళ్ అమ్మవారు కోదండరామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి గోవిందరాజస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు. ఈ విధంగా ఏడు రోజుల పాటు ఈ ఉత్సవం సాగుతుంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



# ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని విమర్శించే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదు

## - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి లేదని టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 5 వ తేదీ అయినా కూడా ఉధ్యాయులకు జీతాలు ఇవ్వలేని కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ ఎలా చేసుకోవాలి అని జగన్మోహన్ రెడ్డి విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని, గత ఐదు సంవత్సరాలు వైసిపి పరిపాలనలో ఉపాధ్యాయులని హింసించిన ఘటనలు, చేసిన మోసాలు ఈ క్రింద వాటికి ఉపాధ్యాయులకు జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఉపాధ్యాయులకు 17వ తేదీ వరకు జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు గత ప్రభుత్వంలో ఉపాధ్యాయుల తారీకు జీతాలు రాలేక నెలవారి కంతులు కట్టలేక ఉపాధ్యాయులు అవమానాలకు గురై ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు కూడా ఉన్నాయని, దీనికి సమాధానం చెప్పాలని జగన్మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నామని పూజించే గురువులతో సమానమైన ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల దగ్గర సెక్యూరిటీ గా పెట్టి మద్యం సేవించే వారి క్యూ లైన్ కంట్రోల్ చేసే పని చేయించడం ఉపాధ్యాయుల ఆత్మాభిమానం దెబ్బతిని మానసిక క్షోభకు గురి చేసిన దానికి సమాధానం చెప్పాలని .ఈ ఘటన ఉపాధ్యాయులు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు. ఉపాధ్యాయులు పొదుపు చేసుకుని ఉన్న పిఎఫ్ ఫండ్ ను వీరి దుర్మార్గ పరిపాలన లో పక్కదారి పట్టించి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు,వృద్ధాప్య వయసు లో ఉన్న ఉపాధ్యాయులు తమ సంతానం వివాహాలు చేయలేక అనేక ఇబ్బందులు, క్షోభకు గురైన ఘటనలు మరచిపోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, జగన్మోహన్ రెడ్డి రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్స్ ఒక రూపాయి కూడా రాకపోగా విడతల వారీగా ఇస్తామని 2030 వరకు గడువు పెట్టడం వలన రిటైర్మెంట్ బెనిఫిట్ చూడకుండానే చనిపోయిన ఉపాధ్యాయులు ఎంతోమంది ఉన్నారన్నారు. ఎర్న్ డ్ లీవ్ బిల్లు పెట్టుకుంటే ఐదేళ్ల కాలంలో ఒక్క రూపాయి రాలేదని, రివర్స్ పి ఆర్ సి ఇచ్చారని డి ఎ అరియర్స్ ఇస్తామని జీవో ఇచ్చి చివరకు ఇవ్వని ఆర్ఎస్ కు టాక్స్ కూడా కట్టించుకున్నారని, కానీ డి ఎ ఆర్య శివకొండ ఉపాధ్యాయులను మోసం చేశారన్నారు. అధికారం లోకి వచ్చిన వారం లోపల సిపిఎస్ రద్దు చేస్తామని రద్దు చేయకుండా టీచర్లపై కేసులు పెట్టి వేధించారన్నారు. సిపిఎస్ కాదని జిపిఎస్ అని కొత్తరకం మోసానికి తెరలేపిన జగన్మోహన్ రెడ్డి పై వాటి కన్నీటికీ ముందుగా సమాధానం చెప్పి టీచర్లు గురించి మాట్లాడితే పద్ధతిగా ఉంటుందని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జయచంద్ర నాయుడు, కార్యదర్శి బాబు నాయుడు, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోతే ఉద్యమం తప్పదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల కు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలు సంక్రాంతి లోపు చెల్లించకపోతే ఉద్యమం చేపట్టడానికి సిద్ధపడతామని రాష్ట్రఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్వేటి నగరంలో స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం ఆ సంఘ 78వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ నెలసరి జీతాల నుండి పొదుపు చేసుకున్న పి.ఎఫ్, ఏపీ జి .ఎల్.ఐ లకు సంబంధించి రుణాలు, తుది చెల్లింపులు, సంపాదిత సెలవులు నగదు చెల్లింపు బకాయిలు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉందన్నారు. వెంటనే బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లిఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు గంటామోహన్‌లి మాట్లాడుతూ 2023 జూలై నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 12వ వేతన సవరణ అమలు చేయాల్సి ఉందన్నారు. పిఆర్సి అమలులో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో 30% మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. బ కాయి పడిన డి.ఏ లు చెల్లించకపోగా ఒకటో తేదీన జీతాలు చెల్లింపు సైతం జాప్యం చేస్తూ గత ప్రభుత్వ విధానాన్నే ఈ ప్రభుత్వం కూడా




కొనసాగిస్తోందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ప్రజల్లో భాగస్వాము లేనని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అరగొండ హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టడానికి ప్రభుత్వం చట్టం చేస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణన లోకి తీసుకోవాలన్నారు. హై స్కూల్ ప్లస్ లను జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. కౌన్సిల్ సమావేశాలు జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 117 జి.ఓ. రద్దు తో పాటు ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు వైద్య చికిత్సలు పొందడం లో నిరుపయోగంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా సరిహద్దులో ఉన్న బెంగళూరు చెన్నై వేలూరు కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డుల ద్వారా వైద్య చికిత్సలు పొందడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లాప్రధాన కార్యదర్శి బోడే మోహన్ ,ఆర్థిక కార్యదర్శి తన్నీరు యువరాజులి తమ నివేదికలను సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, రాష్ట్ర నాయకులు మునెప్ప మొదలి,పురుషోత్తం, ఇలియాస్, జగన్మోహన్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి ,దేవరాజులురెడ్డి,జిల్లా నాయకులు సర్దార్, ఆటుకారు చంద్రశేఖర్, న్యాంతుల్లా, నాగేంద్ర, అమర్నాథ్,వేణు, నరేష్,టి. ఎం.సుబ్రమణ్యం వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లు లోనే చెల్లింపునకు క్యూఆర్ కోడ్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విద్యుత్ బిల్లులు చెల్లింపులు క్యూఆర్ కోడ్లతో మరింత సులభమైందని కార్వేటినగరం విద్యుత్ శాఖ ఏడిఈ చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెల విద్యుత్ బిల్లులో నెల చార్జీలతో పాటు క్యూఆర్ కోడ్ ముద్రించామన్నారు. వినియోగదారులు ఆ కీ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి విద్యుత్ బిల్లులో చెల్లించుకోవచ్చునని తెలిపారు.

# చిన్నారుల అస్వస్థతకు కారకులపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతకు కారకుల పైన చర్యలు తీసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థినులు 23 మంది అస్వస్థతకు గురి కావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఐరాల లోకేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. అదేవిధంగా అస్వస్థత నుంచి తేరుకొని హాస్టల్లో ఉంటున్న బిసి విద్యార్థులను కలిశారు. అందరికీ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహ సంక్షేమ అధికారిని కలిసి అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులకు బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు ఇంకొకసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. చిన్నారులకు ఇలా జరగటం చాలా విచారకరమన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులతో



చర్చించి నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా చూడాలని చెప్పారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో ఏమైనా జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. ఇలాంటి పొరపాట్లు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కలేంద్ర,యూత్ నాయకులు శివ బాలాజీ, ఉషా, హేమంత్ రెడ్డి, అక్బరు తదితరులు పాల్గొన్నారు.